క్లుప్తంగా

పింఛన్ల పంపిణీకి చర్యలు

గరుగుబిల్లి: మండల వ్యాప్తంగా సామాజిక పింఛన్ల పంపిణీ మంగళవారం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో జి.పైడితల్లి సోమవారం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే పింఛన్లు అందజేయనున్నామన్నారు. మండలంలోని 13 గ్రామ సచివాలయాల పరిధిలోని పింఛన్‌దారులకు పింఛన్ నగదు అందజేయాలని ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. పింఛన్ల పంపిణీలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బదిలీ ఉద్యోగులకు సన్మానం



సచివాలయ సిబ్బందిని సన్మానిస్తున్న గ్రామస్తులు

పాలకొండ: మండలంలోని కొండాపురం గ్రామ సచివాలయంలో ఐదేళ్లుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న సిబ్బందిని గ్రామస్తులు సోమవారం సన్మానించారు. పంచాయతీ కార్యాదర్శి ఎ. పవన్‌కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఎ. రాజేష్‌కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ బి. విజయ్‌కుమార్, వీఆర్వో పి. మేఘన, డిజిటల్ అసిస్టెంట్ ఎస్. నిరంజన్‌లను సన్మానించి వారి సేవలను కొనియాడారు. అలాగే వ్యవసాయ సహాయకురాలిగా సేవలు అందించి ఏఈఓ పదోన్నతిపై వెళ్లిన పాగిరి నీలిమను కూడా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయి వనజ, ఉప సర్పంచ్ లంక మహేంద్రనాయుడు, గ్రామ పెద్దలు బచ్చల రామ్మూర్తి, లంక మోహన్, బలగ దుర్గారావు, డి. సాయి, బి. పారినాయుడు, పంచాయతీ కార్యాదర్శి పుష్ప, సిబ్బంది పాల్గొన్నారు.

వాహన తనిఖీలు



వాహన తనిఖీలు చేపడుతున్న పోలీసులు

పాలకొండ రూరల్: పట్టణంలోని స్థానిక పోస్టాఫీసు రోడ్డు, పాత బస్టాండ్, కార్గిల్ కూడలి వద్ద సీఐ ఎం. చంద్రమౌళి ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన వారికి అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ధ్రువపత్రాలు కలిగి ఉండాలని స్పష్టం చేశారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు



గరుగుబిల్లి: వినతిపత్రాలు స్వీకరిస్తున్న హెచ్‌డీటీ సుందరరావు

గరుగుబిల్లి: ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని హెచ్‌డీటీ బి.సుందరరావు తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి పలువురు గ్రామస్తులు హాజరై, తమ సమస్యల పరిష్కారానికి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అర్జీదారు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించాలని హెచ్‌డీటీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం..



భోజనాలను పరిశీలిస్తున్న ఎంఈఓ ఆనందరావు

వీరఘట్టం: ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకంలో మెనూ తప్పనిసరిగా పక్కాగా అమలు చేయాలని ఎంఈఓ ఆర్.ఆనందరావు సూచించారు. సోమవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనం వంటలను ప్రతిరోజూ పర్యవేక్షించాలన్నారు. ఆయనతో పాటు పీడీ పద్మరాజు ఉన్నారు.

చికిత్స పొందుతూ ఉపాధ్యాయుడి మృతి

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని వాడపుట్టి గ్రామ టీడబ్ల్యూజీపీఎస్ ఉపాధ్యాయుడు ఊయక కూర్మయ్య(55) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. గత కొన్నాళ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను చికిత్స నిమిత్తం రాగోలు జెమ్స్ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. అయితే అక్కడే చికిత్స పొందుతుండగా మరణించినట్లు సమాచారం. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతి పట్ల ఎంఈవో బి.చంద్రశేఖర్, ఎంఆర్‌సీ, ఉపాధ్యాయ సిబ్బంది సంతాపం ప్రకటించారు.

సమస్యల వలయంలో

ప్రభుత్వ డిగ్రీ కళాశాల...

- చాలీచాలని గదులతో అవస్థలు
- ఒకే గదిలో రెండు తరగతులు, ల్యాబ్ నిర్వహణ
- ప్రహరీ, ఆటస్థలం లేవు



ఒకే దగ్గర రెండు తరగతి గదులు నిర్వహిస్తున్న దృశ్యం

సీతంపేట:

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. చాలీచాలని గదులతో అవస్థలు పడుతున్నారు. సమస్యలను పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలో సుమారు 300 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో ఎక్కువ శాతం గిరిజన విద్యార్థులే చదువుతున్నారు. బీఏ, బీకాం కంప్యూటర్ సైన్స్, బీఎస్సీ వంటి కోర్సులు నిర్వహిస్తున్నారు. కంప్యూటర్ కోర్సులకు సంబంధించి 400 కంప్యూటర్లు ఉండగా.. త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. ఏళ్ల తరబడి ఉన్న ఈ సమస్యకు అధికారులు



ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సీతంపేట

త్వరలో పరిష్కారం చూపబోతున్నారని అధ్యాపకులు తెలిపారు. 16 తరగతి గదులు అవసరం. కంప్యూటర్ రూమ్, నాలుగు ల్యాబ్‌లకు ప్రత్యేక గదులు ఉండాల్సి ఉంది. అయితే తరగతి గదులు సగం మాత్రమే అందుబాటులో ఉన్నాయి. వీటిలోనే ప్రాక్టికల్ రూమ్‌లు కూడా నిర్వహిస్తున్నామని అధ్యాపకులు చెబుతున్నారు. ఒక్కో గదిలో రెండు తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. దీంతో కొంత ఇబ్బందులు కూడా ఉన్నాయన్నారు. మరికొన్ని క్లాస్ రూమ్‌లు వర్షాలకు పెచ్చులూడి కారిపోతున్నాయి. ప్రిన్సిపాల్ రూమ్ కూడా బీటలు వారింది. ముఖ్యంగా ప్రహరీ సదుపాయం లేదు. కళాశాల చుట్టూ ముల్లపొదలు అలముకున్నాయి. విషసర్పాలు సైతం ఉన్నాయని విద్యార్థులు వాపోతున్నారు. అలాగే విద్యార్థులు ఆడుకోవడానికి కూడా స్థలం లేదు.



బీటలు వారిన ప్రిన్సిపాల్ చాంబర్

ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం..



మా కళాశాలలో చాలా సమస్యలున్నాయి. వీటన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. విద్యుత్ సమస్య ఒక్కటే త్వరలో పరిష్కారమవుతుంది. మిగతా అన్ని సమస్యలు దశల వారీగా పరిష్కారమవుతాయని భావిస్తున్నాం.

– సుశాంత్ జానో, ప్రిన్సిపాల్, సీతంపేట డిగ్రీ కళాశాల

రక్తహీనత నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి బుద్ధేశ్వరరావు

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని రుషినికాలనీ, నిగరాం, జొల్లగూడ, కన్నయ్యగూడ, జేకే పాడు గ్రామాల్లో రక్తహీనత నివారణపై తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం కళాకారుల కళాజాత ప్రదర్శన ద్వారా సోమవారం అవగాహన కల్పించారు. తాడికొండ పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.బుద్ధేశ్వరరావు మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని అరికట్టేందుకు కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆరోగ్య విభాగం వారు.. అవగాహన కల్పిస్తున్నారన్నారు. సికిల్ సెల్ ఎనీమియా అనేది ఒక జన్యుపరమైన వ్యాధి అని, రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తి చేసే జన్యువులు లోపభూయిష్టంగా ఉంటాయని, సాధారణ రక్త కణాల కన్నా సికిల్ సెల్స్(కణాలు) మందంగా ఉంటాయన్నారు. తద్వారా శరీరంలోని వివిధ అవయవాలకు రక్తం సరఫరా సక్రమంగా జరగక తీవ్ర అనారోగ్యం కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో తగిన చికిత్స తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఎస్.వి.ప్రకాష్, బి.లక్ష్మణ, దీపిక, జ్యోతి, లక్ష్మి, ధనలక్ష్మి, సీహెచ్‌వోలు స్వాతి, దివ్య భారతి, అనూష తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి దిశగా భామిని..



మండల కేంద్రంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భామిని: నీతి అయోగ్ చేపట్టిన ఆశావహ బ్లాక్‌ల గుర్తింపు, అభివృద్ధి వంటి అంశాలలో అగ్రభాగాన భామిని మండలం నిలబడడం అభినందనీయమని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తోట సింహాచలం, వైస్ ఎంపీపీ బోనగడ్డి ధర్మారావు, జేసీఎస్ మండల కోఆర్డినేటర్ కొత్తకోట చంద్రశేఖర్ అన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. బాలేరు, భామిని, బత్తిలి పీహెచ్‌సీల పరిధిలో గర్భిణులకు మెరుగైన సేలందించడంలో వైద్యుల పనితీరు అద్భుతమన్నారు. ఆస్పిరేషన్ బ్లాక్‌లో భామిని మండలం దక్షిణ భారతదేశంలో గుర్తింపు పొందడంతో కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 కోట్లు మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ నిధులతో గిరిజన ప్రాంతాలైన నల్లరాయిగూడ, పోలీస్ కోట, ఇసుకగూడ, మనుమకొండ గ్రామాల్లో అభివృద్ధి పనులకు కేటాయించారన్నారు. మండలాన్ని మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలన్నారు.

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు

- డీఎస్పీ రాంబాబు



సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎస్పీ రాంబాబు

పాలకొండ రూరల్: నూతన సంవత్సరం వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీ ఎం. రాంబాబు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో సిబ్బందితో వేడుకలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనుమతుల్లేకుండా బహిరంగ వేడుకలు నిర్వహించేవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వీధి కూడళ్ల వద్ద భారీ మైక్‌సెట్లు, సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంగళవారం రాత్రి 9 గంటల తర్వాత నుంచి డ్రంకన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. అన్నివర్గాల ప్రజలు, యువత పోలీసులకు సహకరించాలని కోరారు. సమావేశంలో సీఐ ఎం.చంద్రమౌళి, పలు మండలాలకు చెందిన ఎస్సైలు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా సహాయ మలేరియా నివారణ అధికారి సూర్యనారాయణ

కొమరాడ: మండలంలో ఇటీవల కురిసిన తుపాను వర్షాలకు మలేరియా జ్వరం వచ్చే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా సహాయ మలేరియా నివారణ అధికారి సూర్యనారాయణ సూచించారు. మండలంలోని మాదలింగి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరిలోనైనా మలేరియా వ్యాధి నిర్ధారణ జరిగిన వెంటనే తక్షణమే వారికి చిక్సిత్స అందజేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం పంపిణీ చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటి ముంగిట అనవసర నీటి నిల్వలను తొలగించాలన్నారు.

ఇన్సూరెన్స్ పేరుతో సభ్యత్వం సిగ్గుచేటు..



మాట్లాడుతున్న ఎంపీపీ, తదితరులు

- ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ

సీతంపేట: ఇన్సూరెన్స్ పేరుతో టీడీపీ, జనసేన పార్టీలు సభ్యత్వాలు కట్టించడం సిగ్గుచేటని ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణతో పాటు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యుడలు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. సోమవారం స్థానిక ఎంపీపీ కార్యాలయం వద్ద కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. రూ.100 కడితే మీకు రూ.5 లక్షల బీమా వస్తుందని నమ్మించి ప్రజల నుంచి బలవంతపు సభ్యత్వాలు తీసుకుంటున్నారని చెప్పారు. ఇటువంటి మాటలను ప్రజలు నమ్మకూడదని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ప్రధానం, ఎస్.తిరుపతిరావు, ముకుందరావు, గంగారావు, ఎంపీటీసీ సభ్యులు ఎస్.చంద్రశేఖరరావు, గణేష్, ఎస్.మంగయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.మురళి, సోమేషు, రమేష్, రంగారావు, తవిటిరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం



కొమరాడ: సైన్స్ ప్రదర్శనలను తిలకిస్తున్న ఎంఈవో నారాయణస్వామి

గుమ్మలక్ష్మీపురం: విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. మండలంలోని భద్రగిరి ఏపీ టీడబ్ల్యూఆర్ పాఠశాల(బాలురు)లో చేపట్టిన విద్య, వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె సోమవారం సందర్శించారు. మండల పరిధిలోని 14 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 25 అంశాలపై విద్యార్థులు ప్రాజెక్ట్ ప్రదర్శనలిచ్చారు. వాటిని చూసి, విద్యార్థుల ప్రతిభను ఎమ్మెల్యే మెచ్చుకున్నారు. విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించేలా విద్యార్థులు తయారు కావాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంఈవో బి.చంద్రశేఖర్, ప్రిన్సిపాల్లు వరప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కొమరాడ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఎంఈవో జామి నారాయణస్వామి విద్యార్థుల ప్రాజెక్టులను సందర్శించి, వారి ప్రతిభను ప్రోత్సహించారు. విద్యార్థులు జి.ప్రియా, ఎస్.భార్గవ్, జి.యశ్వంత్‌నాయుడు, ఎస్.కోమలి, కె.లోకేష్‌ల ప్రాజెక్టులు ఉత్తమ ప్రాజెక్టులుగా నిలిచి, 2025 జనవరి 3వ తేదీన జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాయి.

గరుగుబిల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలను ఎంపీడీవో జి.పైడితల్లి సందర్శించారు. ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంఈవో దత్తి అప్పలనాయుడు, ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఎల్.పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

భామిని: మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన మండల స్థాయి ఎగ్జిబిషన్‌లో 13 హైస్కూళ్ల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను మోడల్, జీజేసీ ప్రిన్సిపాళ్లు ఆర్.శివకుమార్, ఎర్రంనాయుడు, ఫిజిక్స్ లెక్చరర్ నారాయణనాయుడు పరిశీలించారు. సంతోషిని పండా, గుర్జాపు జ్యోత్స్న విజేతలుగా నిలవడంతో నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శనలు..

వీరఘట్టం: స్థానిక బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్‌లు ఆకట్టుకున్నాయి. 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 3 యూపీ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 41 ప్రాజెక్ట్‌లను ప్రదర్శించారు. విద్యార్థులు ఎ.రుషి, పి.గోవిందరావు, ఎల్.దినేష్ విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ఎంఈఓలు ఆర్.ఆనందరావు, డి.గౌరినాయుడు, ఎ.కేశవరావు, జి.శ్రీనివాసరావు, రామారావు, బి.అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.



గుమ్మలక్ష్మీపురం: విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలను తిలకిస్తున్న ఎమ్మెల్యే జగదీశ్వరి



గరుగుబిల్లి: విద్యార్థుల ప్రాజెక్టులను తిలకించి, వాటి పనితీరును అడిగి తెలుసుకుంటున్న ఎంపీడీవో పైడితల్లి



భామిని: ప్రాజెక్ట్ వివరాలు అడిగి తెలుసుకుంటున్న ప్రిన్స్‌పాల్ ఎర్రంనాయుడు



పాలకొండ రూరల్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ సందర్శిస్తున్న అధికారులు



వీరఘట్టం: బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సైన్స్ ఫెయిర్

బాల మేధావులను ప్రోత్సహించేలా..

పాలకొండ రూరల్: బాల మేధావులను ప్రోత్సహించేందుకు సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా సైన్స్ అధికారి జి.లక్ష్మణరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శనలను డిప్యూటీ డీఈఓ పి.కృష్ణమూర్తితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని 15 మండలాల పరిధిలో 457 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారన్నారు. ఎంఈఓ కె.సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న జిల్లా బాలల సంరక్షణ అధికారి సత్యనారాయణ

జియ్యమ్మవలస: స్థానిక వెలుగు కార్యాలయంలో బాల్యవివాహాల నిర్మూలనపై సోమవారం అవగాహన కల్పించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి అల్లు సత్యనారాయణ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన తర్వాతనే ఆడపిల్లలకు పెళ్లి చేయాలని, అలా కాదని ఆ వయసులోపు చేస్తే శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఈ విషయంపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఐసీడీఎస్ పీవో కె.విజయగౌరి, డాక్టర్ పి.జగదీష్, వెలుగు ఏపీఎం త్రినాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ ..



వీరఘట్టం మండలంలోని నీలానగరం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు బెవర రాజమోహనరావు తల్లి రాజేశ్వరి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి సోమవారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శలో సర్పంచ్ వావిలపల్లి పురుషోత్తమరావునాయుడు, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు పొట్నూరు లక్ష్మణరావు, కందల వెంకటనాయుడు, తదితరులున్నారు.

– వీరఘట్టం

ఖాళీ బిందెలతో నిరసన



చొక్కాపు వానివలస గ్రామంలో బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

పార్వతీపురంటౌన్: మండలంలోని చొక్కాపువానివలస గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని వామపక్షనాయకులు సంఘం డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామస్తులకు తాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఖాళీ బిందెలతో ప్రజలతో కలిసి సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు తాగునీరు అందించేందుకు ఇంటింటికీ కుళాయిలు వేసినప్పటికీ తాగునీరు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సంపూర్ణంగా తాగునీరు సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ మేలు జరగాలి..

పాలకొండ రూరల్: రానున్న నూతన సంవత్సరంలో సర్వ మానవాళికి మేలు చేకూరాలని స్థానిక ఆర్‌సీఎం లూర్దుమాత ఆలయ ఫాదర్ పి.సుందరరావు ఆకాంక్షించారు. ఈ మేరకు చర్చిలో సోమవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బైబిల్ ప్రభోదనల అర్థం తెలుసుకుని నడుచుకోవాలని సూచించారు. ఈ క్రమంలో ప్రత్యేక కీర్తనలు, బైబిల్ వ్యాఖ్యలు వినిపించారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

వీరఘట్టం: మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 9, 10వ తరగతి విద్యార్థులకు సోమవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎంఈఓ ఆర్.ఆనందరావు పోటీ పరీక్షలను పర్యవేక్షించారు. విద్యార్థులు కె.హరిణి, వి.కుమారస్వామి, వి.శివ విజేతలుగా నిలిచారు.